కూలీ రేట్లు పెంచాలంటూ..

సివిల్ సప్లయ్ కార్యాలయం ముట్టడి

ఖైరతాబాద్, డిసెంబర్ 18 : హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచి బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఎర్రమంజిల్‌లోని సివిల్ సప్లయి కార్యాలయాన్ని ముట్టడించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. పెద్ద ఎత్తున కార్మికులు సివిల్ సప్లయి కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడంతో గేట్లు తోసుకొని లోనికి వెళ్లి నిరసన తెలిపారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్‌రాజ్ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా హమాలీ కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకోసారి హమాలీ రేట్లు, కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉందని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాది గడిచినా నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. నిత్యం వందలాది క్వింటాళ్లు మోస్తూ, ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా నిర్వహించేలా దోహదపడే హమాలీ కార్మికులను చిన్న చూపు చూడడం బాధాకరమన్నారు. తక్షణమే బిల్లులు చెల్లించాలని, లేని పక్షంలో జనవరి 1 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వై. ఓమయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న హమాలీ కార్మికులు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కార్మిక శాఖ కమిషనర్ ఆర్.చంద్రశేఖరంకు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

హిమాయత్‌నగర్,డిసెంబర్18: భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కారం చేసేందుకు చొరవ చూపాలన్నారు. బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ ఆర్.చంద్రశేఖర్‌ను తెలంగాణ భవన నిర్మాణ కార్మిక యూనియన్ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రాన్ని అందజేసింది.ఈ సందర్భంగా యూనియన్ నగర అధ్యక్షుడు చెట్టుకింది శ్రీనివాస్,నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి మాట్లాడుతూ నగరంలోని లేబర్ అడ్డాల వద్ద మంచినీరు,టాయిలెట్స్,ఐదు రూపాయల భోజనం వంటి సౌకర్యం కల్పించాలన్నారు. ప్రమాద,సహజ మరణాలు సంభవించినప్పుడు కార్మికులకు ఎక్స్‌గ్రేషియాతో పాటు అన్ని విధాలుగా ప్రభుత్వం వారి కుటుంబాలకు అండగా ఉండి సహాయం అందించాలన్నారు.అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ కల్పించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నగర ఉపాధ్యక్షుడు కాశయ్య,నేతలు లింగస్వామి,నాగరాజు, రవి, కురుమూర్తి పాల్గొన్నారు.

అభినందనలు

ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని మహాత్మాగాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఎంజీఐటీ కళాశాలలోని ఎల్రక్టానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో 5వ సెమినార్ చదువుతున్న ఎ.నేహశ్రీ ఢిల్లీలో జనవరిలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో నేహశ్రీను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.సుధాకర్‌రెడ్డి, విభాగాధిపతి డాక్టర్ ఎస్.పి.సింగ్, డాక్టర్ ఎం.రవిచందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– మణికొండ, డిసెంబర్ 18:

మీ..దిక్కున్న చోట చెప్పకోండి..

ఓ భవన నిర్మాణ దారుడు జీహెచ్ఎంసీ అనుమతులు లేకుండా ఇంటిని నిర్మించడమే కాకుండా ప్రజల రాకపోకలకు అడ్డంకులు కలిగిస్తున్నాడు. షేక్‌పేట్ ఓయూ కాలనీ నుంచి వినోభానగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డులో భవన నిర్మాణ సామగ్రి వేసి భవనం నిర్మిస్తున్నాడు. దీనిపై స్థానికులు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదులు చేసినా.. పట్టించుకోవడం లేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో బుధవారం ఏకంగా వినోభానగర్‌కు వెళ్లే రోడ్డును మూసేసి దిక్కున్న చోట చెప్పకోండంటూ స్థానికులను బెదిరిస్తున్నాడు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు దీనిపై చర్యలు తీసుకుని భవన నిర్మాణ దారుడికి బుద్ధి చెప్పాలని పలువురు కోరుతున్నారు. – షేక్‌పేట్ డిసెంబర్ 18

పారిశుద్ధ్య సమస్యలు రాకుండా చూడాలి

శానిటేషన్ సిబ్బందికి సూచనలు చేస్తున్న డీసీ జాకియా సుల్తానా

జూబ్లీహిల్స్, డిసెంబర్ 18 : యూసుఫ్‌గూడ డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్యలు రాకుండా చూడాలని జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా పేర్కొన్నారు. బుధవారం యూసుఫ్‌గూడ వార్డు కార్యాలయంలో శానిటేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించి పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగు పరచాలని ఆదేశించారు. స్వచ్ఛ ఆటో ప్రతి ఇంటికీ వెళ్ళి చెత్త సేకరించాలన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. దుకాణాల బయట చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారాంతపు సంతలలో వీధి వ్యాపారుల భాగస్వామ్యంతో పకడ్బందీగా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఏఎంఓహెచ్ డాక్టర్ సాల్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో శానిటేషన్ సూపర్వైజర్ విజయ్ కుమార్, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

అయ్యప్పమాల ధారణతో.. అలవడనున్న క్రమశిక్షణ

అయ్యప్పమాల ధారణతో క్రమశిక్షణతో కూడిన జీవనం నేర్పుతున్నదని నర్కూడ గ్రామ మాజీ సర్పంచ్ సిద్దులు తెలిపారు. బుధవారం అయ్యప్ప మండలంలోని నర్కూడ గ్రామంలోని అయ్యప్పమాల ధరించిన భక్తులు కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద ఇరుముడులు కట్టుకొని అక్కడి నుంచి శబరియాత్రకు బయలుదేరారు. అంతకుముందు బుర్కుంట సంజీవ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పభక్తులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కుమార్‌యాదవ్, బుర్కుంట నాగేష్, నర్సింహచారి, శేఖర్, స్వామి, ప్రవీణ్, దేవేందర్,మహేష్ బాబు,ప్రకాశ్,శ్రీశైలం, జంగయ్య,అరుణ్, వెంకటేశ్, విజయ్ పాల్గొన్నారు. – శంషాబాద్ రూరల్, డిసెంబర్ 18

శబరికి బయలుదేరిన అయ్యప్పలు

అయ్యప్ప మండల దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు బుధవారం శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు. హైదర్‌గూడలోని మల్కిదాస్ హనుమాన్ దేవాలయంలో ఇరుముడులు కట్టుకొని 43 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో దీక్షను పూర్తి చేసుకున్న సాబాద విజయ్‌కుమార్, కౌలన్ వరదరాజురెడ్డి, పెంటల సుధాకర్‌రెడ్డి, జైరాజ్‌రెడ్డి, దేవేందర్ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమలై వెళ్లారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజల్లో నారగూడెం మల్లారెడ్డి, మొండ్ర కొమురయ్య, నందకిషోర్, మ్యాడం మధు, జయానంద్‌రెడ్డి, సనివెళ్లి కృష్ణ, శివ, శ్రీశైలం, దేవేందర్, రావుల జగన్ తదితరులు పాల్గొన్నారు. – మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 18

సమాజానికి పనికొచ్చే నైపుణ్యం కావాలి

సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ హన్మంత్‌రెడ్డి తదితరులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 18 : సమాజానికి పనికొచ్చే నైపుణ్యం పిల్లలకు అవసరమని లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ పిలుపునిచ్చారు. బుధవారం శంషాబాద్ పట్టణంలోని ఎంఎంఆర్‌గార్డెన్‌లో వైద్యుడు హన్మంత్‌రెడ్డి దంపతులు, హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సమాజానికి పనికొచ్చే నైపుణ్యం పిల్లలకు అవసరమని వివరించారు. రోజుకు లక్షల మంది గుండెపోటుతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడితే వారిని మించిన దేవుడు మరొక్కరు లేరన్నారు. కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, కౌన్సిలర్లు మేకల వెంకటేశ్, శంషాబాద్ మండలంలోని ప్రైవేటు పాఠశాల విద్యార్థులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నాకు న్యాయం చేయండి..

హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రమ్య

హిమాయత్‌నగర్, డిసెంబర్ 18 : కొంత కాలంగా తనతో కలిసి ఉండని భర్త ఇతరుల వద్ద తీసుకున్న డబ్బుల విషయంలో అకారణంగా తనను వేధింపులకు గురిచేస్తున్న పోలీసులపై చర్యలు తీసుకుని తగిన న్యాయం చేయాలని బాధితురాలు దాసరి రమ్య ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. బుధవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ సికింద్రాబాద్‌కు చెందిన కల్యాణ్‌తో తాను 2009లో ప్రేమ వివాహం చేసుకోగా తమకు ముగ్గురు సంతానం కలిగారని తెలిపారు. అతడితో విడాకులు తీసుకున్న తరువాత వారాసిగూడకు చెందిన నంబూరి విజయ్‌వంశీ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నానని పెండ్లి చేసుకుని మీ పిల్లలను సైతం చూసుకుంటానని నమ్మించి 2021 నవంబర్‌లో వివాహం చేసుకున్నట్లు తెలిపారు.ఆయనకు వివాహ సమయంలో ఆయనకు రూ.10 లక్షలు, 40 తులాల బంగారం కట్నం కింద ఇవ్వడం జరిగిందన్నారు. వివాహమైన తరువాత కొద్దిరోజులు తనతో మంచిగా ఉన్నాడని అదనపు కట్నం కోసం మద్యం సేవించి నిత్యం తనను మానసికంగా వేధింపులకు గురిచేసి గత నెల నవంబర్ 25న ఇంట్లో ఉన్న డబ్బు లు, బంగారం తీసుకుని తనను వదిలివేసి విజయ్‌వంశీ వెళ్లిపోయాడు. పలుమార్లు ఫోన్ చేసినా స్విచ్‌ఆఫ్ వచ్చిందన్నారు. తనకు తెలియకుండానే కొంత మందికి వివిధ రంగాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి వారి వద్ద డబ్బులు తీసుకున్నాడని ఆయన వెళ్లిపోయిన తర్వాత తెలిసిందన్నారు. ఈ క్రమంలోనే కొంత మంది బాధితులు నంబూరి విజయ్ వంశీపై బాధితులు నవంబర్ 28న చిలకలగూడ పీఎస్‌లో, ఈ నెల 3న చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని పోలీసులు ఇంటికొచ్చి తనను ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు.విజయ్‌వంశీపై పోలీసులు చర్యలు తీసుకోకుండా తనకు ఎలాంటి సంబంధం లేకున్నా ఈ కేసులో తనను ఇరికించేందుకు పోలీసులు కుట్ర పన్నుతూ మహిళ అని చూడకుండా మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని లేనిపక్షంలో తనకు ఆత్మహత్య శరణ్యమని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు.

21న న్యాయ విద్యార్థుల సదస్సు

చిక్కడపల్లి, డిసెంబర్ 18: అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలు), భారత న్యాయ విద్యార్థుల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 21 సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర 2వ న్యాయ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి, సమాఖ్య కన్వీనర్ అలీ న్యాయ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రెండు సంఘాల ఆధ్వర్యంలో సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టరును ఆవిష్కరించారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్

మణికొండ, డిసెంబర్ 18: అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ వెల్లడించారు. మంచిరేవులలోని ఎస్సీ కాలనీలో బుధవారం రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రజా అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో లోటుపాట్లు లేకుండా పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లంకల పద్మవీరారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లంకల పాపిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు దొబ్బ లక్ష్మణ్, జి.డి.క్రాంతి, పి.శ్రీనివాస్, రాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

దంత సంరక్షణ అవసరం

మానవుడి మనుగడలలో దంత సంక్షణ ఎంతో ముఖ్యమని , ప్రధానంగా చిన్నారులకు సంరక్షణపై అవగాహన పెంచాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు డా. కె.శ్రీనివాస బాబు అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన దంత వైద్య శిబిరంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఐసీఏఆర్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐసీఏఆర్- ఐఐఎంఆర్) రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దంత వైద్య శిబిరం నిర్వహించి దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. – వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 18 :

అదృశ్యమైన వ్యక్తి చెరువులో పడి మృతి

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 18: అదృశ్యమైన వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తొండుపల్లి చెరువులో వ్యక్తి పడి ఉన్నట్లు గుర్తించిన స్థానికులు అతడిని బయటకు తీసి చూడగా అతడు మృతి చెందినట్లు గుర్తించారు. రెండు రోజుల క్రితం మండలంలోని కవ్వగూడ గ్రామానికి చెందిన మొట్టు భాస్కర్ (37) మొయినాబాద్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఉన్న బంధువుల వద్దకు వెళ్లి అక్కడి నుంచి చెరువులో చేపలు పట్టడం కోసం వెళ్తున్నట్లు చెప్పి వెళ్లిన అతడు తిరిగి రాకపోవడంతో శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బుధవారం తొండుపల్లి చెరువులో పడి మృతి చెందిన వ్యక్తి మొట్టు భాస్కర్‌గా గుర్తించిన్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ఉస్మానియా దవాఖానకు తరలించారు.అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జీడీఏ కోర్సులో ఉచిత శిక్షణ

బేగంపేట్, డిసెంబర్ 18: బొల్లినేని మెడిస్కిల్స్ ఆధ్వర్యంలో జీడీఏ కోర్సులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ కోర్సు చేరేందుకు 20 నుంచి 35 ఏండ్ల లోపు విద్యార్థులు అర్హులన్నారు.
పదవ తరగతి పాసైన వారు కోర్సులో చేరవచ్చునని తెలిపారు. మూడు నెలల శిక్షణ పూర్తి అయిన వెంటనే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు కల్పించనున్నట్టు చెప్పారు.

పశు సంపదను కాపాడుకోవాలి

మాజీ ఉపకులపతి డాక్టర్ హఫీజ్

వ్యవసాయ యూనివర్సిటీ ,డిసెంబర్ 18 : దేశ వ్యాప్తంగా పశుసంపదను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని శ్రీ వెంకటేశ్వర మాజీ ఉపకులపతి డా.హఫీజ్ సూచించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో 33వ నేషనల్ కాంగ్రెస్ నేషనల్ సింపోజియం ఆఫ్ పారాసిటాలజీ అనే అంశంపై రెండో రోజు చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి జంతువులు, ఫౌల్ట్రీ, జంతువుల నుంచి వ్యక్తులకు వ్యాపించే వ్యాధులపై ప్రభావం చూపే పరాన్న జీవుల నియంత్రణ, చికిత్సపై శాస్త్రీయ సదస్సు నిర్వహించారు. పరాన్న జీవుల ద్వారా జంతువులకు, వ్యక్తులకు వ్యాపించే వ్యాధులను నియంత్రించడానికి ఆధునిక పరిశోధనలపై చర్చ జరిగిందన్నారు. వివిధ విభాగాలలో అపూర్వ ప్రతిభ కనబర్చిన అధ్యాపకులు , విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యాకల్టీ డీన్, సదస్సు ఆర్గనైజింగ్ కార్యదర్శి డా. ఉదయ కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ శరత్ చంద్ర , కళాశాల అసోసియేట్ డీన్ డా. మాధురి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ వెటర్నరీ పార్సిటాలజీ అధ్యక్షులు డా శంకరణ్, కార్యదర్శి డా. అనిష్ యాదవ్, విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. హరికృష్ణ, విస్తరణ సంచాలకులు డా. కిషన్ కుమార్,దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ఆశాఖ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు

పంజాబ్ శాస్త్రవేత్తకు ఫెల్లోషిఫ్ అవార్డు అందజేస్తున్న మాజీ వీసీ హఫీజ్ ,రిజిస్ట్రార్ శరత్‌చంద్ర

పాఠశాల వద్ద పొగాకు ఉత్పత్తుల విక్రయం

వ్యక్తిపై కేసు నమోదు

ఖైరతాబాద్: టీ స్టాల్ ముసుగులో ఓ వ్యక్తి ప్రభుత్వ పాఠశాల సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు వాటిని స్వాధీనం చేసుకొని నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాగుట్టలోని బాలాపుర బస్తీలో ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల సమీపంలో దొంగల శ్రీనివాస్ (39) టీ స్టాల్ నిర్వహిస్తున్నాడు. టీతో పాటు సిగరెట్లు, గుట్కా, పాన్ మషాలాలు, ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్నాడు. ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాలకు వంద గజాల పరిధిలో ఎవరూ మత్తు పదార్థాలను విక్రయించవద్దు. కాని నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాల వద్దనే శ్రీనువాస్ ఈ వ్యాపారం నిర్వహిస్తుండడంతో సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి అతడి వద్ద ఉన్న వివిధ బ్రాండ్ల సిగరెట్ డబ్బాలు, గుట్కా, పాన్ మషాలాల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బడి వద్దే.. సిగరెట్ల దుకాణం

వెంగళరావునగర్, డిసెంబర్ 18 :నిబంధనలకు విరుద్ధంగా బడి వద్దే నిర్వహించే సిగరెట్ల దుకాణంపై మధురానగర్ పోలీసులు దాడులు నిర్వహించారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం..కార్మిక నగర్ ప్రభుత్వ పాఠశాలకు 100 మీటర్ల లోపు రెట్రో డ్రైవ్ పేరుతో ఎం.డి.ముస్తఫా అనే వ్యక్తి పాన్ షాపును నిర్వహిస్తూ సిగరెట్లను విక్రయిస్తున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా సిగరెట్లు విక్రయిస్తుండడంతో షాప్‌పై పోలీసులు మంగళవారం రాత్రి దాడులు నిర్వహించి రూ.10 వేలు విలువ చేసే సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రయం

ముగ్గురి అరెస్ట్

బంజారాహిల్స్: విశాఖపట్నంలో గంజాయి కొనుగోలు చేస్తున్న ఓ వ్యక్తితో పాటు గంజాయి కొనేందుకు వచ్చిన మరో ఇద్దరిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. విశాఖపట్నం జిల్లాకు చెందిన సౌబండి ప్రేమ్‌కుమార్(21) బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2లోని ఇందిరానగర్‌లో నివా సం ఉంటూ యానిమేషన్‌గా పనిచేస్తుంటాడు. తన జిల్లాకు చెందిన శంకర్ అనే వ్యక్తి వద్దనుంచి గంజాయి కొనుగోలు చేసి నగరానికి తెచ్చి కస్టమర్లకు విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో ఇందిరానగర్‌లో ప్రేమ్‌కుమార్ కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు.అతడితో పాటు గంజాయి కొనుకున్నేందుకు వచ్చిన నందినగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ బానోత్‌లక్ష్మణ్ నాయక్(24), లఖన్ మలాకర్(23) అనే కుక్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరివద్దనుంచి 2కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు.

మద్యానికి డబ్బులు ఇవ్వలేదని..



నర్సింహులు(ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 18: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి కనిపించకుండా పోయిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ వెంకటేశ్వర కాలనీకి చెందిన నర్సింహులు (53) లేబర్‌గా పని చేస్తున్నాడు. నర్సి ంహులు మద్యానికి బానిసై ఇంట్లో తరచు డబ్బుల కోసం అడిగేవాడు. ఈ క్రమంలో ఈ నెల 16న ఇంట్లో మద్యం కోసం డబ్బులు అడుగగా వారు ఇవ్వలేదు. సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద వాకాబు చేశారు. ఆచూకీ లభించకపోవడంతో మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సెమి క్రిస్మస్ సంబురాలు

ఎర్రగడ్డ, డిసెంబర్ 18: బోరబండకు చెందిన 'బెత్సధ ఛారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోరబండ సైట్–3లోని సెంటినరి బాప్టిస్టు చర్చిలో జరిగిన ఈ సంబురాలకు వందలాది మంది క్రైస్తవులు హాజరుకాగా సుమారు 70 మంది పాస్టర్లు పాల్గొన్నారు. సువార్త గాయకుడు బ్రదర్ సాయిల్ క్రీస్తు జన్మ పాటలతో అలరింపజేశారు. జబర్దస్త్ రాజమౌళి క్రిస్మస్ సందేశాన్నిచ్చి పలు వినోద కార్యక్రమాలను నిర్వహించారు. బెత్సధ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.ఎం.ఆంథ్రూపాల్ సంస్థ కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. మారుమూల గ్రామాల్లో పేద ప్రజలకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వారికి కావాల్సిన చికిత్సలకు సహకరిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం 70 మంది పాస్టర్లను ఆయన సన్మానించారు.

సెమి క్రిస్మస్ సందర్భంగా పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆంథ్రూపాల్, రాజమౌళి, సాయిల్ తదితరులు

దహన సంస్కారాలకు సాయం

ఖైరతాబాద్, డిసెంబర్ 18 : మృతి చెందిన ఓ వ్యక్తి దహన సంస్కారాలకు ఓ సామాజిక సేవకుడు సాయం అందజేశాడు. వివరాల్లోకి వెళితే ప్రేమ్‌నగర్‌కు చెందిన లక్ష్మణ్ అనే యువకుడు పెయింటింగ్ పనులు చేసుకుంటూ కుటుంబంతో కలిసి ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. నెల రోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న లక్ష్మణ్ బుధవారం మృతి చెందాడు. భార్య వద్ద అంత్యక్రియలకు సరిపడా డబ్బులు లేకపోవడంతో ఆమె ప్రేమ్‌నగర బస్తీ కమిటీని ఆశ్రయించింది. కమిటీ సభ్యులు బంజారాహిల్స్‌లోని 12/13 హిందూ శ్మశానవాటికల సేవా సంఘం అధ్యక్షుడు, సామాజిక సేవకుడు రవీందర్ దృష్టికి తీసుకురావడంతో ఆ కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించి, దగ్గరుండి అంత్యక్రియలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయనను బస్తీ కమిటీ సభ్యులు అభినందించారు.

LOSS OF SHARE CERTIFICATE(S)

TATA CONSULTANCY SERVICES LIMITED

Regd Office: Nirmal Building, 9th Floor, Nariman Point, Mumbai-400 021.

NOTICE is hereby given that the Certificate for the under mentioned securities of the Company has been Lost / misplaced and the holder of the said securities / applicant has applied to the Company to issue Duplicate Certificate. Any person who has a claim in respect of the said securities should lodge such claim with the Company at its Registered Office within 15 days from this date, else the Company will proceed to issue Duplicate Certificate without further intimation. **Folio No: C2G0000166, Certificate Nos: B11408611 & B21415594.**

Name of holder and Jt. holder if any	Kind of Securities & face value	No.of Securities	Distinctive Numbers
Giridhar Sithamraju	Equity Shares of Re. 1/- each	294 588	489355899 - 489356192 978699424 - 978700011

Place: 991-B, Rd. # 48, Jubilee Hills, Hyderabad, Telangana-500 033. **Applicant:**
Date: 18 December, 2024. **Giridhar Sithamraju**